WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 4 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 331 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

భవిష్యత్తు కోసం...

## ప్రకృతిని సంరక్షించుకోవాలి

గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన గిర్ వన్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ



2



2

## సీపీఐకి ఒక ఎమ్మెల్సీ ఇవ్వండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సాంబశివరావు



2

కొత్త దంపతులు... అత్యవసరంగా

## పిల్లలను కనండి

జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యాఖ్యలు



2

అయోధ్య రామ మందిరంపై...

## ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర

ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ అరెస్టు

తెలంగాణలో...


# మిషన్ సీఎం చేంజ్

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మార్పే దీనికి నిదర్శనం
- ముఖ్యమంత్రిని మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు
- మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది
- ఒక్క మంత్రి కూడా సీఎంను ఖాతరు చేయడంలేదు
- ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు ఖాయం
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్దకు ముఖ్యమంత్రిని రాని అని మంత్రి ఉత్తమ్
- బీజేఎల్‌పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు



రాహుల్ గాంధీని కలిసిన తరువాత ఎవరో తన సీటుపై కన్నేశారని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు





**హైదరాబాద్ మార్చి 3(నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే ఇక మారేది ముఖ్యమంత్రేనని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే, దిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యం. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి ..మిగతా 2లో



ఏపీ నీటి చౌర్యంపై కేంద్రానికి

## రేవంత్ ఫిర్యాదు

- కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం
- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపీ
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ మార్చి 3(నిఘా న్యూస్):** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం ..మిగతా 2లో

## వైభవంగా ఆస్కార్ పండగ

ఆనోరా మూవీకి అవార్డుల పంట

అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



2

11వేల నుంచి వంద ఎకరాలకు

## గంజాయి సాగును తగ్గించాం

ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలనకు నిరంతర కృషి

అసెంబ్లీలో వెల్లడించిన హోం మంత్రి అనిత

**అమరావతి మార్చి 3(నిఘా న్యూస్)** గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఏపీని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు ..మిగతా 2లో



ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీలుగా...

## పింగిలి శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్య విజయం

**నల్గొండ మార్చి 3(నిఘా న్యూస్):** ఉపాధ్యాయ కోటా ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. నల్గొండ -ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్ -మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ టీచర్ ఎంఎల్‌సీగా మల్క కొమురయ్య గెలుపొందారు. నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో జరిగిన కౌంటింగ్‌లో శ్రీపాల్ రెడ్డి తన ప్రత్యర్థులైన అలుగుబెల్లి నర్సిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దీంతో అధికారులు ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎంఎల్‌సి నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం ..మిగతా 2లో





## త్వరలో మెగా డీఎస్సీ

16,347 పోస్టుల భర్తీకి సన్నాహాలు

రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు ప్రహారీల నిర్మాణం

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్

**అమరావతి మార్చి 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్నానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో ..మిగతా 2లో

# బాబుతో పవన్ భేటీ

ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చ

**అమరావతి మార్చ్ 3 (నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల ..మిగతా 2లో



ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో....

## 100 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకే



ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్ల నిలిపివేత

తెలంగాణ రాష్ట్ర సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ..మిగతా 2లో



బండిని తొలగించి కేసీఆర్ బినామీగా

## బీజేపీ అధ్యక్షుడైన కిషన్ రెడ్డి

కిషన్ రెడ్డిని మేము బిచ్చం వేయమనడం లేదు

కేంద్రం సానుకూలంగా ఉన్న అడ్డుపడుతున్న కిషన్ రెడ్డి

హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ఫైర్

**హుస్నాబాద్ మార్చ్ 3 (నిఘా న్యూస్):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్రం హామీలు ఇచ్చినా నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చింది అని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రి తో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డిది. వరంగల్ ఎయిర్ పోర్టల్ కు ఏనాడైనా కిషన్ రెడ్డి ప్రయత్నించారా, బండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ బినామిగా అధ్యక్షుడు అయ్యాడు. ఇప్పుడు కూడా బిఆర్ఎస్ కు బినామీ గా ఉన్నాడు. మీరు అడ్డుకొనట్లయితే తెలంగాణకు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదు, మేమేమీ ..మిగతా 2లో

# తెలంగాణలో మిషన్ సీఎం చేంజ్

**మొదటి పేజీ తరువాయి...**

మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని, ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక, ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు, సామంత రాజు



తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక మంత్రి తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని, దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే, రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయ నీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, ఈ కుర్చీపై కన్నేశారా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితితోనేనా లేక మరేద్కెనా కారణముందా అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే, ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు. సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు, సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జీని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్టులు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

## సీపీఐకి ఒక ఎమ్మెల్సీ ఇవ్వండి

**హైదరాబాద్ మార్చి 3(నిఘా న్యూస్)** పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో గాంధీ భవన్‌లో సోమవారం సీపీఐ నేతలు భేటీ అయ్యారు. మిత్రపక్షాల పొత్తు ధర్మంలో భాగంగా సీపీఐకి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని వారు కోరారు. తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఐదు స్థానాలు ఖాళీ అయ్యాయి ఈ క్రమంలోనే పదవుల కోసం నాయకులు పోటీ పడుతుండగా రేవంత్ రెడ్డికి షాక్ ఇచ్చేలా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. తమకు రెండు స్థానాలు ఇవ్వాలని పట్టుబడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేశామని ఆ సమయంలో తమకు ఇచ్చిన హామీ మేరకు రెండు స్థానాలు ఇవ్వాలని సీపీఐ కోరింది. ఈ మేరకు సీపీఐ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో సమావేశమయ్యారు. కొన్ని నిమిషాల పాటు చర్చించిన అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేశాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాకు ఒక సీటు మాత్రమే ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇస్తానన్నారు కానీ ఇవ్వలేకపోయారు' అని కూనంనేని గుర్తుచేశారు. 'శాసనసభ కోటాలో ఎమ్మెల్సీ ప్రకటన రావడంతో స్నేహ ధర్మాన్ని పాటించాలని కాంగ్రెస్ పార్టీని కోరాం. రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాలని కోరాం' అని ఎమ్మెల్యే కూనంనేని తెలిపారు. ఇప్పుడు ఒక ఎమ్మెల్సీ ఇవ్వండి తర్వాత మరొకటి ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. మాకు రావాల్సిన కోటాను అడుగుతామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సీపీఐ నుంచి ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఎమ్మెల్సీ స్థానాన్ని ఆశిస్తున్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్ తో భేటీ అయిన వారిలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, కలవేని శంకర్, ఎం.బాల నర్సింహ, ఈటీ నర్సింహ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని కొరుతూ సీపీఐ నాయకులు పీసీసీ చీఫ్ కి వినతి పత్రం అందజేశారు.

## కొత్త దంపతులు... అత్యవసరంగా పిల్లలను కనండి

**చెన్నై మార్చి 3(నిఘా న్యూస్)** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే, రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబ నియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి ఎనిమిది నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అయోధ్య రామ మందిరంపై... ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర

**గాంధీనగర్ మార్చ్ 3 (నిఘా న్యూస్):** అయోధ్య రామ మందిరంపై ఉగ్రదాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భారత్ భగ్నం చేసింది. గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా హర్యానాలో ఉగ్రవాది రెహ్మాన్‌ను అరెస్ట్ చేసింది. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు. భద్రతా సంస్థల సమాచారం మేరకు ఐఎస్ఐ సంస్థ అబ్దుల్ రెహ్మాన్ ద్వారా అయోధ్య రామ్ మందిరంపై దాడి చేయించేందుకు ప్లాన్ చేసింది.

## ఏపీ నీటి చౌర్యంపై కేంద్రానికి రేవంత్ ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా, తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు.

## భవిష్యత్తు కోసం... ప్రకృతిని సంరక్షించుకోవాలి

**గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన**

**గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ**

**గాంధీనగర్ మార్చి 3(నిఘా న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వ పడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించారు. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

## బండిని తొలగించి కేసీఆర్ బినామీగా బీజేపీ అధ్యక్షుడైన కిషన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**



కిషన్ రెడ్డిని బిచ్చం వేయమని అడగడం లేదు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడుగుతున్నాం. తమిళ నాడు వంటి రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేస్తాయి. కేంద్రానికి కడుతున్న పన్నుల్లో మేం ఇక్కడ డిఫాల్ట్ గా లేము కేంద్రం నుంచి నిధులు తేవడం లో కిసాన్ రెడ్డి కి ప్రణాళిక లేదు. ఈ రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి నువ్వు చేస్తే చెప్పాలి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు సహించం కుల గణన పై నేను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లకు ఫారాలు పంపాను. అయినా వారు వివరాలు ఇవ్వలేదు. కుల గణనపై బిఅర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదు, కుల గణనను కేంద్రంలో ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులదే. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు 70 కులాలను ఓబీసీ లుగా గుర్తించినట్లు చెప్పారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలి హైదారాబాద్ రామగుండం రాజీవ్ రహదారి ఎనిమిది వరసల రహదారిగా మార్చాలని కోరారు.

## వైభవంగా ఆస్కార్ పండగ



**లాస్ ఎంజిల్స్ మార్చి 3(నిఘా న్యూస్)** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండిరది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ, 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక ల్కెవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమోడలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదల్కెన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఇక అనోరా కథ విషయానికొస్తే, ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడ్కెన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు, ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది. అతడిని వదిలేస్తుందా, అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం. ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీలుగా... పింగిలి శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్య విజయం

**మొదటి పేజీ తరువాయి...**

సాధించారు. వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,139 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు మొదలైన కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 9 గంటలకు ముగిసింది. మొత్తం 25 టేబుళ్లలో కౌంటింగ్ నిర్వహించారు. అదేవిధంగా కరీంనగర్ -మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా మల్క కొమురయ్య విజయం సాధించారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ జరిగింది. ఈ నియోజకవర్గంలో 25,106 మంది ఓటు వేయగా బిజెపి మద్దతున్న కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి. మరోవైపు కరీంనగర్ -మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం కౌంటింగ్ కొనసాగుతోంది. మంగళవారం వరకు ఫలితం రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో.... 100 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకే

**మొదటి పేజీ తరువాయి...**

ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీ పడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత, పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడిరచారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



## బాబుతో పవన్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నేడు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## 11వేల నుండి వంద ఎకరాలకు గంజాయి సాగును తగ్గించాం

**మొదటి పేజీ తరువాయి...**

అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. '11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లాల వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## త్వరలో మెగా డీఎస్సీ

**మొదటి పేజీ తరువాయి...**

అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయంత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టివీలు, ల్కెటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ



**సిద్దిపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ప్రకటించారు. పబ్లిక్ పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

- రూ.99 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన కాంగ్రెస్ నేత



**ఉప్పల్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్‌కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99 లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీ వాసులకు అంద చేశారు. కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి రాఘవేందర్ భవాని రాఘవీర్ ఇందుమతి కవిత కె న్ చారి ఉమా మహేశ్వర్ రావు, సంతోష్ లుద్ రెడ్డి, పాండు అదంకి యాదగిరి పూస శ్రీనివాస్ రాజు సాయి బాబా ఏ.శ్రీనివాస్, లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

# మాదిగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా విబి నరసింహ



**చిలుకానగర్, మార్చి 3 (నిఘా న్యూస్):** చిలుక నగర్ ఎస్సీ మాదిగ సంక్షేమ సేవా సంఘం కు ఎన్నికల నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తారు. 2025–2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంగం అధ్యక్షులుగా వి.బి.నరసింహ, గౌరవ అధ్యక్షులుగా శామీర్ పేట్ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రామచందర్, జోగు రామ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అంతకల్లా అశోక్, సంయుక్త కార్యదర్శి గండి నర్సింగరావు, జోగు సుదర్శన్ కోశాధికారిగా పల్లాటి రమేష్, ఉపకోశాధికారిగా సుక్క హరిబాబు, సలహాదారులుగా బొల్లం లక్ష్మణ్, రామ్ చర్ల బలరాం, మారపాక నాగయ్య లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా భీ విద్యాసాగర్ గండి కృష్ణ పి నాగార్జున సభ్యతి సతీష్ వ్యవహరించగా ఎన్నికల కమిషనర్ గా చుక్కా పరశురాం లు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన విబి నరసింహ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం శాసశక్తులకు కృషి చేస్తానని, సంఘ సభ్యులందరినీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానన్నారు. సంఘంలోని సభ్యులకు ఏ ఆపద వచ్చినా ముందుండి సహకరించి పరిష్కరిస్తానన్నారు. సంఘంలోని సభ్యుల సూచనలు సలహాలు తీసుకొని అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

# సర్ మౌంట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి






**ఉప్పల్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ గణేష్ నగర్‌లో గల సర్ మౌంట్ స్కూల్7 వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. బొమ్మకు బాలయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక, వెస్ట్రన్, గ్రూప్ డాన్సులు, సమాజ సందేశాలతో కూడిన నృత్యాలతో అదరగొట్టారు. ఈ వార్షిక ఉత్సవాలలో భాగంగా చైర్మన్ బాణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ, చదువులతోపాటు వారిలో దాగి ఉన్న అన్ని కళలను బయటకు తీసి విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దమే మా సర్ మౌంట్ ధ్యేయం అన్నారు.పిల్లలకు స్కూల్ విద్యాభ్యాసం ముగిసిన తర్వాత కూడా తమపై చదువులకు కావలసిన నిరంతరం మార్గ నిర్దేశం చేస్తానని వారిని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో కావాల్సిన మెలుకువలు, సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, ఉప్పల్ మండల ఎంఈఓ ఆర్ రామారావు, ట్రస్మా మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ జే నాగరాజు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల

## హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ చేతన



**హబ్సిగూడ, మార్చి 3 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన చొరవతో డివిజన్లోని గాంధీ గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వెరిక్స్ అనలాటిక్స్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకొలిపె జాగృత జ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానమని,మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని వారు సూచించారు. అనంతరం హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ ఈ గ్రంథాలయం పోటీ పరీక్షలు రాసేవారికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారికి మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెరిక్స్ అనలా టిక్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ సంద్రీ, సూర్య ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్, వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బిజెపి నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు,ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, బండి పద్మ, జిల్లెల్ల రవీందర్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, బోమ్మగోని రఘుపతి గౌడ్, భానోత్ పదతియ నాయక్, కనావత్ రాజునాయక్, రమేష్ నాయక్, అల్మాపురి సురేష్, కట్ట భాస్కర్, జిల్లా శ్రీనివాస్, హరిబాబు, పెంటవల్లి వెంకన్న, పీసరి శంకర్, పారుపల్లి హనుమంతారావు, అవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, వెంకట్ సాయి, సాదినేని గీత, కొండేరు ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**,నిజాంపేట్ మార్చ్ 3(నిఘా న్యూస్):** 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేసి మెప్పించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన పదవతరగతి విద్యార్థులు చక్కటి పాఠ్యాంశ బోధన చేసి ఆరు నుండి 10వ తరగతి విద్యార్థులకు బోధించి తమదైన ముద్ర వేసుకున్నారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా అవకాశం ఇస్తే చక్కగా ఉపాధ్యాయులను అనుకరిస్తూ అనుసరిస్తూ బోధించారు. అలాగే విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచి వారి అనుభవాలను పంచుకున్నారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్గా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ఎండి జాకీ, జాయింట్ కలెక్టర్ గా ఎస్కే ఫాతిమా, రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా తెలుగు మీడియం విద్యార్థిని శైలజ, విద్యాశాఖాధికారిగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియంకు చెందిన లావణ్య, మండల విద్యాశాఖ అధికారిగా సురేందర్ నాయక్ ప్రధానోపాధ్యాయులుగా హర్షద్, గణిత ఉపాధ్యాయురాలుగా గాయత్రి, వినయ్ కుమార్, రిషిత, పిఈటి గా మీనాక్షి, అక్షిత, జగన్, నరసింహులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా భవాని బయోసైన్స్ ఉపాధ్యాయులుగా సునీల్ తెలుగు ఉపాధ్యాయులుగా చందన, చిన్న, పవిత్ర, సురేష్, వ్యవహరించారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా బాలరాజ్ హిందీ ఉపాధ్యాయులుగా వసంత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా రిషిత , తెలుగు భాష ఉపాధ్యాయులుగా సిహెచ్ మోహన్ పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ గా పదవ తరగతికి చెందిన జి.కార్తిక్ చాలా చక్కగా వ్యవహరించి మెప్పించారు.అనంతరం చక్కటి బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులను ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, దేవి సింగ్ గురూజీ మారుతి, హరి, విఠల్, శ్రీనివాస్ రాథోడ్, విజయ్ కుమార్, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, భారతి, విజయలక్ష్మి, సురేఖ, స్వతంత్రం, సత్యనారాయణ, రాజు, కాశీనాథ్, వెంకటరామిరెడ్డి, సుశీల, ప్రవీణ్ నర్సింలు, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమస్యలపై మిలియన్ మార్చ్


- కరపత్రాలను ఆవిష్కరించిన
- సర్పంచుల సంఘం అధ్యక్షుడు సింగరాయ గౌడ్



**జవహర్‌నగర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర విభజన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చ్–10 న టాంక్ బండ్ పై గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సర్పంచుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల ముందు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యక్రమం జరిగింది. తెలంగాణ స్వతంత్ర సమరయోధుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టియుజేఏసి రాష్ట్ర కమిటీ అచ్చువేసిన కరపత్రాలను ఆవిష్కరించారు. టియుజేఏసి సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా మార్చ్–10 న హైదరాబాద్, టాంక్ బండ్ పై జరిగే మిలియన్ మార్చ్ ‌ను విజయవంతం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు పిలుపునిచ్చారు. టియుజేఏసి సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి తోపాటు ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, పీఓడబ్ల్యూ (విముక్తి) రాష్ట్ర నాయకురాలు పెర్క సునిత, న్యూడెమోక్రసీ శివబాబు, కాంగ్రెస్ మైనార్టీ మాజీ కార్పొరేటర్ ఎం.డి ఫారూక్, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, బీఎస్పీ జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, బీఎస్పీ మహిళా విభాగం సుప్రీయ రెడ్డి, టివిఐవి మబ్బు బాలు, గౌడసంఘం బండి రమేష్ గౌడ్, బహుజన రక్షణ సమితి రామగిరి విజయ్ శంకర్, అడ్వకేట్స్ ఫోరం అతిక్, జావిద్, కొన్నె వేణు ద్రావిడ, మహంకాళి బిక్షు, గిరి, టియుజేఏసి కళ్ళెపు చర్చల చంద్రన్న ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం బాబన్న, ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, గంగి రాజు, డి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 8న లోక్ అదాలత్ రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. స్వాతి రెడ్డి




సిద్దిపేట, మార్చి 3 (నిఘా న్యూస్): ఈనెల 8వ తేదీన జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగు తుందని తెలిపారు. ఈనెల 8వ తేదీన శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించను న్నారని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యాభర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుంది అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజి ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 25వేల కేసులను పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజి మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.






శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం వసంతం మండపం వద్ద స్వామి అమ్మవారికి వసంతల నిర్వహించారు. ముందుగా కలశస్థాపన గణపతి పూజ పుణ్యావచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి స్వామి అమ్మ వాళ్లకు పాలు పెరుగు తేనె చందనముతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి అమ్మవారిని పూల మాలలతో అలంకరించి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి చెంచయ్య నాయుడు హరి భక్తులు పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తి, మార్చి 3 (నిఘా న్యూస్):

# రుతున్న టెక్నాలజీపై పోలీసులకు శిక్షణ

## జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, మార్చి 3 (నిఘా న్యూస్):** జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో ఫిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏఏ అంశాలు క్రోడికరించాలి, నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలాలు సందర్శించిన సమయంలో సాక్షాదారాలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి, నేర స్థలంలో ఏఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి, ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎంఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్ సిబ్బంది ఉన్నారు.

# ఒంగోలు వైసిపి ఇన్చార్జిగా రవిబాబు

## శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**పహాడీషరీఫ్, మార్చి 3(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒంగోలు నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త చుండూరు రవిబాబును ఆ పార్టీ అధినేత జగన్ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రవిబాబు అభిమానులు మహేందర్ ముదిరాజ్, వాసు బాబు, శివ ముదిరాజ్, రోహిత్ వెంకట్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నిమ్మల జన్మదిన వేడుకలు

### హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లిం, మార్చి 3 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ యువ నాయకుడు నిమ్మల సంతోష్ రావు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంతోష్ రావు శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణారావు చేతుల మీదగా పారిశుద్ధ కార్మికులు, పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నిమ్మల సంతోష్ రావు కీలక పాత్ర పోషించి యువతను ప్రోత్సహించారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, మాధవరం రంగారావు, గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, కార్తీక్ రావు స్థానిక నాయకులు సందీప్ ముదిరాజ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం



**నారాయణపేట, మార్చ్ 3 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.రాంచందర్, ఎ.ఓ. జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీజే సౌండ్స్ పెడితే జైలుకే

### వరంగల్ ఏసిపి నందిరాం నాయక్



**వరంగల్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ ఎస్ఎస్‌సి, ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు ఇబ్బంది గురిచేసిన వృద్ధులకు చిన్న పిల్లలకు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్‌ను, నడిపే ఆపరేటర్లపై డీజేల యజమానులపై మరియు వేడుకల కోసం డీజే సౌండ్స్‌ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి డీజేలని సీజ్ చేసి వారిని జైలుకి పంపుతామని ఏసిపి నదిరాం నాయక్ హెచ్చరించారు.

## ఎంపీ పెళ్లి రోజున సాయి మందిరంలో పూజలు



**తూప్రాన్, మార్చి 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, తూప్రాన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, మంజుల దంపతుల కోసం సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలోకి విచ్చేసిన భక్తులందరికీ అన్న సంతార్పణ జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ బిజెపి నాయకులు, భారతీయ జనతా పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**ముస్తాబాద్, మార్చి 3 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటాకర్ల ప్రభాకర్ మాతృమూర్తి తాటాకర్ల నర్సవ్వ అనారోగ్యంతో నాలుగు రోజుల మరణించడం జరిగింది. విషయం తెలుసుకుని ఆదివారం రాత్రి ప్రభాకర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించి నర్సవ్వ చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఎవరు అధైర్య పడద్దని ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నేనుంటా అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ నాయకులు బాలయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# రేడియంట్ స్కూల్లో షీ టీం అవగాహన సదస్సు




**నారాయణపేట, మార్చ్ 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని, రేడియంట్ హైస్కూల్లో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను, నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ కనబరచి బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయంలో నైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108, 100, 112 లకు ఫోన్ చేసి పోలీసు ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ టీం ప్రమీల, రాధిక, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలు

- కాంగ్రెస్ నేతల వైఖరి మారకపోతే వీహెచ్ ఇంటి ముందు ధర్నా
- అక్బర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్‌పేట, మార్చ్ 3(నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆరోపించారు. స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ పేరిట కొన్ని రోడ్లకు నిధులు మంజూరు కాగా, వాటి ప్రారంభోత్సవాలకు కాంగ్రెస్ నేతలు అడ్డుపుల్లలు వేస్తున్నారని తెలిపారు. సోమవారం బాగ్ అంబర్ పేట్ డివిజన్‌లోని సోమసుందర్ నగర్ లో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నిధులు మంజూరైన పనులు ప్రారంభిద్దామంటే కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ రావాలని, వి.హనుమంతరావు, రోహిణ్ రెడ్డి రావాలని చెబుతున్నారని పేర్కొన్నారు. వారికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. డివిజన్ లోని మందుల బస్తీలో రోడ్డును తవ్వగా మా నాయకులు రాకుండానే రోడ్డు ఎలా వేస్తారని కాంగ్రెస్ నాయకుడు శంభుల శ్రీకాంత్ గౌడ్ అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వారి మధ్య సమన్వయం లేక పోవడంతో పనులు పెండింగ్ అవుతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తాను కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డికి ఫోన్ చేసినా ఆయన లిఫ్ట్ చేయడం లేదని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించక పోతే ఒకరోజు వి.హనుమంతరావు ఇంటి ముందు ధర్నా చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. పాములబస్తీ, ప్రభుత్వం దవాఖాన ముందు గల్లీలలో ఇదే పరిస్థితి ఉందని ఆయన వివరించారు.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

### నాంపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా



**నాంపల్లి, మార్చి 3 (నిఘా న్యూస్):** విద్యార్థులు కంటి ఆరోగ్య పరీక్షలు చేసుకోవడంతో, కంటి సమస్యలు ఏమైనా ఉంటే ప్రాథమిక దశలోనే తెలుస్తాయని, తద్వారా కంటి సమస్యలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా, కంటి వైద్య విభాగపు అధికారిణి (హెచ్.ఓ.డి) డాక్టర్ బి.రత్నమాల వెల్లడించారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా, కంటి వైద్య విభాగపు అధికారిణి (హెచ్. ఓ డి) డాక్టర్ బి రత్నమాల పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆధ్వర్యంలో, ఆర్‌బిఎస్‌కే వైద్యులు నాంపల్లి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దూరపు చూపు సమస్య నిర్ధారణ పరీక్షల నిమిత్తం నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సరోజినీ దేవి కంటి ఆసుపత్రి డాక్టర్లు, ఆప్తల్మిక్ డాక్టర్ వనజ, విద్యార్థులకు దూరపు కంటి సమస్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూరపు కంటి సమస్యల పరీక్షలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో వ్యాధులు నిర్ధారణ అయితే, ప్రాథమిక వైద్యంతోనే తదితర వ్యాధులు నయం అవుతాయని విద్యార్థులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని, ప్రభుత్వ సేవలను కొనియాడారు. ప్రతిరోజు 100 మంది విద్యార్థులకు దూరపు కంటి సమస్యల నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ సందీప్ పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఉత్కృష్ట్ క్రీడోత్సవం



**మేడ్చల్, మార్చి 3(నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల "ఉత్కృష్ట్" పేరిట ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, జెఎన్టియుహెచ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, విభాగాధిపతి డా.ఎన్ఎస్ దిలీప్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, అందుకు తగ్గ పునాదులు పిన్న వయస్సు నుండే ఉండాలని తెలిపారు. క్రీడల వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని, రోగ నిరోధక శక్తి మెరుగవుతుందని, బుద్ధి వికాసం చెందుతుందని తెలిపారు. క్రీడల వల్ల సామాజిక నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవడం, గెలుపోటములను సమంగా చూడగలగటం వంటి ఎన్నో ఉపయోగాలున్నాయని డా.దిలీప్ తెలిపారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనిషికి నూతనోత్తేజాన్ని కలిగిస్తాయని, తద్వారా విద్యార్థులు జీవితంలో దేనికి కుంగుబాటుకు లోను కారని అన్నారు. తమ కళాశాల చదువులతో సమానంగా క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ విద్యార్థి తప్పకుండా ఏదో ఒక క్రీడలో తమ నైపుణ్యాన్ని కనబర్చాలని, అప్పుడే విద్యార్థి జీవితం పరిపూర్ణం అయినట్టని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జె. నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎ.మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాథం, ఎస్ఎస్సి కన్వీనర్ డా.పురుషోత్తమ ప్రసాద్, సమన్వయ కర్త శైలజ రెడ్డి, పి.డి వంశీకృష్ణ, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేట డివిజన్‌లోని డిడి కాలనీలో 40లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేస్తున్న బిటీ రోడ్ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. డిడి కాలనీ సాయి బాబా టెంపుల్ నుండి రామక్రిష్ణ నగర్ వరకు చేపడుతున్న బీటీ రోడ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీలలో పర్యటించారు. గత కొన్ని రోజులుగా స్ట్రీట్ లైట్స్ సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన స్ట్రీట్ లైట్ అసిస్టెంట్ ఇంజనీర్ సౌమ్య కు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావు, జిహెచ్ఎంసి డిఇ ప్రశాంతి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్ర మోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మార్చ్ 3(నిఘా న్యూస్):

## హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తాండూరు, మార్చి 3 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని శాంతినగర్ లో నూతనంగా నిర్మించిన హన్స గ్రాండ్ హెూటల్ ను ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యానికి డాక్టర్ శెట్టి వైశాలి, డాక్టర్ బసవరాజ్, ప్రోపరేటర్ సర్వేశ్వర్ రెడ్డి లకు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 50వేలను అప్పగించిన పోలీసులు




**కరీంనగర్, మార్చి 3 (నిఘా న్యూస్):** నిజాయితీని చాటుకున్న రామడుగు మండలం గుండి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎస్. శ్రీనివాస్ కరీంనగర్ రామడుగు మండలం గుండి గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్ సోమవారం విధులకు హాజరయ్యేందుకు కరీంనగర్ నుండి రామడుగు మండలానికి చెందిన గుండి గ్రామానికి వెళ్తుండగా రామడుగు గ్రామ శివారులోని కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద యాభై వేల రూపాయల నగదు దొరికింది. ఈ విషయాన్నీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపాడు. విషయాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే బాధితులను కనిపెట్టి ఈ డబ్బును వారికి అందజేయ వల్సిందిగా కోరారు. విషయాన్నీ తెలుసుకుని వెంటనే స్పందించిన పోలీసులు బాధితుడిని కనిపెట్టారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు ఎల్లయ్యగా గుర్తించారు. బాధితుడు గంగు ఎల్లయ్య తమ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయానికి గాను విగ్రహాల కొనుగోలు కోసం రామడుగుకు వస్తుండగా మార్గమధ్యలో డబ్బును పోగొట్టుకున్నాడని బాధితుడు పోలీసులకు తెలిపాడు. ఈ డబ్బును పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నుండి తీసుకుని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ, బాధితుడు గంగు ఎల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, రామడుగు ఎస్సై శేఖర్ ఇతర గ్రామస్థులు వున్నారు.

## ఖాజీపేట సోమిడి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

### కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్లు



**వరంగల్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఖాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడి బొడ్డురాయి రోడ్లు విస్తరణ ప్రారంభోత్సవ కార్యక్రమాలు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రమ రవీందర్ యాదవ్ విజయ్, సయ్యద్ రజాలి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఏళ్ల తడబడి అభివృద్ధిని నోచుకోని ఖాజీపేట ప్రాంతానికి అభివృద్ధి బాటలో నిధులు విడుదల చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఖాజీపేట ప్రాంతం ఒక మెగా సిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఖాజీపేట ప్రజలకు ఒక బహుమతిని అందిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి బిలాల్, 63 డివిజన్ మైనార్టీ అధ్యక్షులు బిలాల్ కురేషి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నదునూరి కుమారస్వామి బొందేలు సురేష్ ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

### ఘనంగా బండారు వైష్ణవ్ ఆరవ జయంతి

### పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అంబర్‌పేట, మార్చ్ 3(నిఘా న్యూస్):** బండారు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్ (లంక) ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. బండారు వైష్ణవ్ 6వ జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



రంజాన్ నెల ప్రారంభోత్సవ సందర్భంగా అంబర్‌పేట్ డివిజన్ హైమద్ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోసిన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ముస్లిం సోదరులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మోసిన్, అఫ్రోజ్, దావూద్, అజార్, డాక్టర్ పాషా, సలీం తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మార్చ్ 3(నిఘా న్యూస్)

## ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి




**మేడ్చల్, మార్చి 3(నిఘా న్యూస్):** అనాధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని మేడ్చల్ మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బి.నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనాధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2020వ సంవత్సరంలో రూ.వేయి చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న లేఅవుట్లు, ప్లాట్ల యజమానులు మార్చి 31 2025 వరకు పూర్తి ఫీజు చెల్లించడం ద్వారా 25శాతం రాయితీ పొందవచ్చునని దీని కొరకు తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 28జారీ చేసిందని తెలిపారు. ఫీజు చెల్లించడానికి మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 10నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. సెలవు రోజుల్లో కూడా హెల్ప్ డెస్క్ సేవలు అందుబాటులో ఉంటాయని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ గురించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్‌లో అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు. పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు. 6281453929, 9866796368, 8886589563.

## సబ్సిడీ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు : ఎంపీడీఓ అరుణ



**చంద్రగిరి, మార్చి 3 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఎంపీడీఓ కార్యాలయంలో కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ లకు బ్యాంకర్లతో మంగళవారం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని పాకాల ఎంపీడీఓ అరుణ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.లోన్ మంజూరు కోసం నమోదు చేసుకున్న బీసీ, కాపు, ఈబిసి, రెడ్డి, కమ్మ కులాలకు సంబంధించిన దరఖాస్తుదారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## మైసమ్మ దేవాలయం నూతన కార్యవర్గం



**అంబర్‌పేట, మార్చ్ 3(నిఘా న్యూస్):** గోల్నాక జైస్వాల్ గార్డెన్ శ్రీ మైసమ్మ టెంపుల్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. టెంపుల్ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.ఇంద్రసేన్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా కె.దిలీప్ గౌడ్, కోశాధికారిగా పంజాల వెంకటేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.శ్రీహరి చారి, సభ్యులుగా పి.రామస్వామి, కె.ఈశ్వరయ్య, కె.అశోక్ కుమార్, మహిళా సభ్యురాలిగా టి.కృష్ణవేణిలు ఎన్నికయ్యారు.

# మిర్చి రైతుల సదస్సును జయప్రదం చేయండి

### కరపత్రాలు విడుదల చేసిన రైతు సంఘం నాయకులు



**ఏటూరునాగారం, మార్చి 3 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో సోమవారం మిర్చి రైతు కల్లాల దగ్గర తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ నాయకులు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సారయ్య మాట్లాడుతూ మిర్చి పంటకు క్వింటాకు 25 వేల ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఏటూ రునాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ములుగు జిల్లాలో మిర్చి పంట 25వేల ఎకరాలకు పైగా రైతులు గత రెండు సీజన్లుగా సాగుచేసి పండిస్తున్నప్పటికీ కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చీడ పీడల వంటి, నల్లి తెగుళ్ళ వంటి రోగాలు సోకి పంట దిగుబడి రాకపోవడం, మిర్చి రైతులు పూర్తిగా కంగుతిన్నారని, అందువల్ల క్వింటాకు 25 వేల రూపాయలు పలక వలసిన మిర్చి ధరలు కింటాకు 12 వేల నుండి 13 వేల వరకు పడిపోవడం, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దుక్కి దున్ని మొక్క నాటిన నుండి మొదలుకొని పంట చేతికి అందే వరకు ఒక ఎకరానికి పెట్టుబడి ఖర్చు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందని దిగుబడులు మాత్రం ఎకరానికి 10 నుండి 15 కింటాలు కూడా రాకపోవడం వచ్చిన పంటకు సరైన రేటు పలకక పోవడం వలన మిర్చి రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు, మిర్చి ఎగుమతులతో విదేశీ మారక నిల్వలు పెంచుకున్న ప్రభుత్వం ఆపదలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర నిర్ణయించడం లేదు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం మిర్చి ఏగుమతలకు అనుమతి నిచ్చి ఫీడ్ మార్కెట్ సంస్థల ద్వారా కొనుగోలు చేసి రైతు ఆత్మహత్యల నుండి కాపాడాలని కోరారు. కాగా మిర్చి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీన జిల్లాస్థాయి రైతు సదస్సు వెంకటాపురం మండలంలో జరుగుతున్నదని ఈ సదస్సుకు ఆయా మండలాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర కమిటీ నాయకులు) తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ నాయకులు ఎంపీ గఫూర్, పాషా, హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఏం డి.యాకూబ్, సంతోష్ ,కాసిం, అన్వర్, సురేందర్, సత్యనారాయణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** ఈ నెల 14వ తేది పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జనసైనికులు, యువకులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ సభకు హాజరై దేశంలో కనివిని రీతిలో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 12,13,14 తేదీల్లో పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయడంపై తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల ఇన్చార్జిలతో సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ సమన్వయ కర్త హెూదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివాసంలో సోమవారం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుంచి 300 మందికి తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరు అయ్యేలా చూడాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే కొంతమంది నియోజకవర్గ ఇన్ చార్జీలు ఐదు వందల మందిని సభకు తరలించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంపై సన్నాహక సమావేశంలో చర్చించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి పిటాపురానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్ల పైనా చర్చినట్లు ఆయన చెప్పారు. దేశ రాజకీయాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు సృష్టించినట్లే ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. జనసేన చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి జనసేన ఇన్‌చార్జీ తోట వినూత, సత్యవేడు ఇన్ చార్జీ లావణ్య కుమార్, తిరుపతి నుంచి రాజా రెడ్డి, సర్వేపల్లి ఇన్ చార్జీ, సురేష్ నాయుడు, గూడూరు ఇన్ చార్జీ మునిగిరిష్, వెంకటగిరి ఇన్‌చార్జీ, ప్రకాష్, చంద్రగిరి ఇన్‌చార్జీ దేవర మనోహర్, రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు తమ్మినేని వెంకటేశ్వర రావు, ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, చంద్రబాబు, మధుబాబు, హరిశంకర్, పుటుకూరి ఆనంద్, విజయ్ కుమార్, తోట కృష్ణయ్య, ఆకుల వనజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీరుపై బిఆర్ఎస్ నిరసన



**ముస్తాబాద్, మార్చి 3 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రైతులకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మానేరు కాల్వ ద్వారా పంటలకు నీళ్లు అందించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిస్తూ ముస్తాబాద్ పట్టణంలోని మానేరు కెనాల్ పారకం,19, 20, 20/1 నెంబర్ డిస్ట్రిబ్యూటర్ ల దగ్గర రైతులతో కలిసి నాయకులు కాల్వలో నిరసన తెలియజేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం పొలాల దగ్గరకు వెళ్లి ఫోటోలు దిగారని వండిపడ్డారు. పంటలు ఎండుతున్నాయని నీళ్ల కోసం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి అడిగిన రైతులను అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే వారు చూసి పొలాలు బాగున్నాయన్న 19 డిస్టిబ్యూటర్ దగ్గరనే క్రింది మడి నీళ్లు లేక ఎండిపోతుందని . ముస్తాబాద్ పట్టణంలో కెనాల్ పారకం కింద ఉన్న భూములకు 30 శాతం వరకే నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు, ఇంకా 70 శాతం పొలాలకు సక్రమంగా నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఇకనైనా కాంగ్రెస్ నాయకులు రైతులపై అబద్ధాలు,అసత్య ప్రచారాలు చేయడం మానేసి బాధ్యత కలిగిన ప్రభుత్వ పార్టీగా రోడ్డు ఎక్కకుండా అవగాహనతో మెదులుకోవాలని సూచించారు.మాటలు కాకుండా నీళ్లు విడుదల చేసి పంట పొలాలను ఎండకుండా చూడాలని హితవు పలికారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, బాలరాజు, బాలేల్లు, దేవయ్య, రాజు, శంకరయ్య, రాజు, ఎల్లయ్య,రాజు, పెద్దులు, ఎల్లయ్య,శీను, పర్శరాములు, శ్రీను,చంద్రం, చంద్రయ్య, ఎల్లం,రాజయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సీజన్‌లో సమస్యలు లేకుండా చూస్తాం

● రైతుల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత ● మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చ్ 3(నిఘా న్యూస్):** మామిడి సీజన్‌లో రైతులకు సమస్యలు లేకుండా చూస్తామని రైతు ప్రయోజనాలే మాకు ముఖ్యమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మామిడి సీజన్‌కి సంబంధించి మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు, సంబంధిత అన్ని శాఖల అధికారులు , మార్కెట్ సిబ్బంది, పాలకవర్గంతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని రైతులు, వ్యాపారులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని అన్నారు. రైతులకు కనీస వసతులు కలిపిస్తామని వారికి విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడతామని అన్నారు.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ అంజిరెడ్డి , ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్



సిహెచ్. బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు రఘుపతి రెడ్డి ,జైపాల్ రెడ్డి,అంజయ్య లక్ష్మి, నరసింహ గోవర్ధన్ రెడ్డి, నవరాజ్ గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, పలువురు వ్యాపారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ ఊటువంక గ్రామంకు చెందిన బోడిగుట్ట మల్లయ్య సతీమణి బోడిగుట్ట చెల్లెమ్మ(108)మృతి చెందారు.విషయం తెలుసుకున్న టిడిపి నేత మొగరాల ఆనందయ్య,వర్డు మెంబర్ బి.నరసింహులు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధర్యం చెప్పారు.

– చంద్రగిరి, మార్చి 3 (నిఘా న్యూస్):



రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ జన్మదిన వేడుకలను తాండూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బంటారం లలిత, సాహూ శ్రీలత, బలప, రజనీకాంత్, భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

– తాండూరు, మార్చి 3 (నిఘా న్యూస్):

## ఈనెల ఐదున... మహిళల స్పైనల్ హెల్త్ పై చర్చా కార్యక్రమం



**హైదరాబాద్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** హర్ హెల్తీ స్పైన్ ద్వారా మహిళల్లో వెన్నెముక సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని సీఎస్ఎస్ హెచ్, ఎన్ సూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్), దాదాపు మూడు వేలకు మందికి పైగా క్లయింట్లను పరిశీలించగా, అందులో 75 శాతం మంది మహిళలు స్పైన్ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 5న కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమం జరుగనుందని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




**చంద్రగిరి, మార్చి 3(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని)తన సొంత నిధులతో కొనుగోలు చేసిన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, స్కేల్ పరీక్షా సామాగ్రిని స్థానిక నేతలు ఇరుగు గురుమూర్తి,బొల్లినేని మహేష్ కుమార్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా పాకాల,దామలచెరువు, మొగరాల, కె.వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఎమ్మెల్యే ఆదేశాలకు స్థానిక నేతల చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి నాని అహర్నిషలకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పంపిణీ కార్యక్రమంలో సుబ్బయ్య, రవి, సుదర్శన్, సుబ్బు, రాజు, రెడ్డి ప్రసాద్, పలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవానికి కమీషనర్‌కు ఆహ్వానం

### ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్



**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** ఈ నెల 8న జరగనున్న మహిళా దినోత్సవం కు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఐఏఎస్ ను మున్సిపల్ పార్కు వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపి నాయుడు ప్రధాన కార్యదర్శి వి. జగన్నాథం ఆహ్వానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రంగాల నుంచి కొంతమంది మహిళలను గుర్తించి వారికి సన్మానం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో తిరుపతి నగర్ కమిషనర్ ర్ గా తప్పకుండా పాల్గొనాలని రమ్మన్నారు. అలాగే ప్రకాశం మున్సిపల్ పార్కులో జరగనున్న కార్యక్రమాన్ని గురించి కమిషనర్‌కు విన్నవించారు. అలాగే పార్క్ చెట్లకు నీళ్లు పట్టడం ఆకర్షిక అనుగుణంగా వాకింగ్ చేసే దారిలో నీళ్ల పట్టించి అభివృద్ధిపై చర్యలు చేపట్టాలని కోరారు .




## గుజరాత్ నుండి చార్ ధామ్ పాదయాత్ర

### యువకుడిని సత్కరించిన భారతీయ ధర్మ పరిషత్ ర రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి

**జగ్గంపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** గుజరాత్ నుంచి బయలుదేరిన 22సంవత్సరాల ఓ యువకుడు ఆధ్యాత్మిక చింతనతో చార్ ధామ్ పాద యాత్ర పేరిట జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు దాదాపు 16 వేల కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర చేసుకుంటూ సోమవారం జగ్గం పేట చేరుకున్నారు. జగ్గంపేట జాతీయ రహదారి మీదుగా వెళుతున్న ఆ యువకుడిని చూసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అతన్ని స్థానిక హోటల్ కి తీసుకువచ్చి సాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. 22సంవత్సరాల వయసులో పాదయాత్రగా దైవదర్శనాలు చేపడుతున్న ఆ యువకుడిని అభినందించారు. అనంతరం ఆ యువకుడికి బస ఏర్పాటు చేశారు. సోమవారం మొత్తం విశ్రాంతి తీసుకుని రేపు ఉదయం అల్పాహారం తీసుకుని బయలుదేరారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరికి ఆ యువకుడు కృతజ్ఞతలు తెలిపి పాదయాత్రను ముందుకి కొనసాగించారు.

## సీఐ, ఎస్ఐలను సన్మానించిన బిజెపి నేతలు





**ఏటూరునాగారం, మార్చి 3 (నిఘా న్యూస్):** అక్రమ గోవులను తరలిస్తున్న ముఠాను పట్టుకుని వైద్య పరీక్షలు నిర్వహించి గోశాలకు తరలించడంతో పాటు పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినందుకు గాను ఏటూరు నాగారం సిఐ.అనుముల శ్రీనివాస్, ఎస్సై.తాజుద్దీన్ లను స్థానిక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షులు గండెపల్లి సత్యం, జిల్లా కౌన్సిలర్ నెంబర్ గద్దల హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు గద్దల ప్రణయ్, కర్నే సంపత్,మాజీ మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను,యువ మోర్చా మండల అధ్యక్షుడు పెయ్యల రాకేశ్ తో పాటు బిజెపి నాయకులు గడ్డం శ్రీధర్, బొల్లె శ్రీను, లొటపెటల అజిత్, బోడరాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి అహల్య బాయి హెూల్కర్ జయంతి వేడుకలు



**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో లోకమాత దేవి అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని ప్రిన్సిపల్ డా.టి నారాయణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి మహిళా సాధికారత గురించి ప్రసంగించగా, ముఖ్య వక్త అయినకే శ్యాంప్రసాద్ సామాజిక సమరస్థ, జాతీయ కన్వీనర్, న్యూఢిల్లీ వారు అహల్యాబాయి హెూల్కర్ జీవితం గురించి పరిచయం చేస్తూ విద్యార్థినులలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా.టి నారాయణమ్మ మహిళలను శక్తివంతం చేయడంలో అహల్యాబాయి హెూల్కర్ పోషించిన పాత్రను కొనియాడారు. ఆమె మార్గాన్ని అనుసరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. గౌరవ అతిథులు ఆచార్య వై.వి రామిరెడ్డి, డా.ఎం.పద్మావతమ్మ మాట్లాడుతూ హెూల్కర్ సాధించిన విజయాలను, పలు దేవాలయాల నిర్మాణంలో వారి కృషిని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ స్థానిక సభ్యులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తుల ఆహ్వానం




**అమీన్‌పూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ పురపాలక వాస్తవ్యులకు తెలియపరచునది ఏమనగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు 25% రాయితీతో కూడిన ఫీజు చెల్లింపు చేయడానికి జీవో ద్వారా వెసులుబాటు కల్పించడం జరిగినది. ఇట్టి అవకాశం తేది: మార్చి 31, 2025 వరకు ఉంటుంది. దరఖాస్తుదారులకు నేరుగా మొబైలు ద్వారా ఫీజు డీటైల్స్ సందేశం పంపబడుతుంది. గ్రామ పంచాయతి కార్యాలయం నుండి భవన నిర్మాణ అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టి ఎల్ఆర్ఎస్2020లో దరఖాస్తు సమర్పించిన దరఖాస్తుదారులు కూడా ఈ అవకాశని వినియోగించవలసి ఉంటుంది. ఎల్ ఆర్ ఎస్ 2020 లేఅవుట్ దరఖాస్తులు సమర్పించిన లేఅవుట్ యజమానులు కూడా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవచ్చు. ఎల్ ఆర్ ఎస్ కు సంబందించిన సందేహాల నివృత్తికి అమీన్ పూర్ పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి సందేహాలు ఉన్న కాల్ సెంటర్ నెంబర్ (9885678997) ద్వారా తెలుసుకునే అవకాశము కల్పించారు. కావున ఇట్టి సదావకాశాన్ని అమీన్ పూర్ పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

# వందనపురి కాలనీలో మాజీ కౌన్సిలర్ కాటాకు సన్మానం



అమీన్‌పూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్): అమీనుపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలని రోడ్ నెంబర్ - 8లో ఆదివారం రోజు రాత్రి 8 గంటలకు 15 ,13 వార్డు కౌన్సిలర్స్ కాటా సుధారాణి జి.లావణ్య శశిధర్ రెడ్డి కి, అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డికి జరిగిన ఆత్మీయ సత్కార సభ శోభాయమానంగా, కన్నుల పండుగలా ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణంలో వందనపురి కాలనీవాసుల ఆధ్వర్యంలో జరిగింది. గడచిన అయిదు సంవత్సరాల పదవీ కాలంలో కౌన్సిలర్స్ కౌన్సిల్ సమావేశాల్లో వందనపురి కాలని కోసం కోట్ల రూపాయల నిధులను తెచ్చి, కాలని అభివృద్ధికి బాటలు వేసిన సందర్భంగా వారికి అభిమానంతో కాలనీవాసులు చేస్తున్న ఆత్మీయ సన్మాన నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు కాలని మహిళా ప్రతినిధులు వినూత్నంగా ముఖ్య అతిథులకు ఎదురేగి వెళ్లి ఒక వైపు పూలు వెదజల్లుతుండగా, మరో వైపు బాణసంచాతో సంబరాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రయోక్త డి.ఎల్.వి. శ్రీనివాస్ ముఖ్య అతిథులను సభావేదిక పైకి ఆహ్వానించారు. తదుపరి అతిథులు బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ బి. సుధాకర్ యాదవ్ ని, ఆలయ బోర్డు సభ్యులు మల్లేష్ యాదవ్, లక్ష్మీకాంత్ రావు, లక్ష్మీ సాయి మెడోస్ మల్లేష్ ఇక్రిశాట్ కాలని మహేష్ ని వేదిక మీదికి ఆహ్వానించారు. కాలని మహిళలను పిలిచి ముఖ్య అతిథులు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, 15 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కాటా సుధారాణికి, 13 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ జి. లావణ్య శశిధర్ రెడ్డికి శాలువాలతో సత్కారం జరిపి గజమాలను వేశారు. అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి దంపతులను టీమ్ వందనపురి సభ్యులు శాలువాతో సత్కరించి, గజమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బీరంగూడ గుట్ట శివాలయం ఛైర్మన్ సుధాకర్ యాదవ్ ని, ఆలయ కమిటీ సభ్యులను టీమ్ వందనపురి సభ్యులు శాలువాలతో సత్కరించారు. సభ ప్రారంభంలో వందనపురి కాలనీవాసులు లక్ష్మీనారాయణ యాదవ్, శ్రీధర్, ప్రభాకర్ గుప్తా, పోచాగౌడ్, వెంకటేశ్వర రావు, ప్రభావతి, జయ, అనూష, లక్ష్మి తదితరులు కౌన్సిలర్స్ కాలనీకి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించారు. గౌరవ అతిథులుగా బి. సుధాకర్ యాదవ్ వందనపురి కాలని గతంలో ఎలా వుండేదో తెలుపుతూ కొందరి పేర్లు ప్రస్తావించి కాలని అభివృద్ధికి ఎలా సహకరించారు తెలిపారు. లక్ష్మీ సాయి మెడోస్ మల్లేష్ కౌన్సిలర్స్ వార్డు పరిధిలో చేసిన వర్క్స్ గురించి తెలిపారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల్లో వందనపురి కాలనీలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. వందనపురి మెయిన్ రోడ్ నుంచి ఇసుకబాయి వరకు పెద్ద డ్రెయినేజీ లైన్స్, సిసి రోడ్, ఇసుకబాయి వాగు మీద వంతెన తదితర పనులు చేసినట్లు తెలిపారు. తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ, 13 వార్డు పరిధిలో 100 శాతం సిసి రోడ్లు పూర్తి చేశామని తెలిపారు. మీరు ఓట్లు వేసి గెలిపించారు. మీకు పనులు చేయటమే మా బాధ్యతగా భావించి అంకిత భావంతో పని చేశామని అన్నారు.

ముఖ్య అతిథి 15 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కాటా సుధారాణి తమ ప్రసంగంలో కాలనీవాసుల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. 15 వార్డు పరిధి చాలా ఎక్కువ కావడంతో మిమ్ములను అప్పుడప్పుడు కలవటానికి వీలు లేకపోయినా, మీ ప్రతినిధిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో వార్డు అభివృద్ధికి కోట్లాది నిధులు సాధించి, పనులు చేయించాము అన్నారు. నా వార్డు పరిధిలో కూడా శశిధర్ రెడ్డి ముందుండి పనులు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీరు ఓట్లు వేసి నన్ను గెలిపించినందుకు గడచిన అయిదు సంవత్సరాల కాలంలో ఎక్కువ నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రెండు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన మా ఇద్దర్నీ కౌన్సిలర్స్ గా గెలిపించినందుకు, ఈ రోజు మాకు జరిగిన ఆత్మీయ సన్మాన సభలో మాకు గజమాలలతో సత్కరించిన టీమ్ వందనపురి సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథులకు మొమెంటోలను టీమ్ వందనపురి సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించటానికి, విజయవంతం చేయటానికి కృషి చేసిన టీమ్ వందనపురి సభ్యులు అడ్వకేట్ రవికుమార్, లక్ష్మీనారాయణ యాదవ్, డి.ఎల్.వి. శ్రీనివాస్, ఎ. లక్ష్మీనారాయణ, స్నేహ రెసిడెన్సీ అసోసియేషన్, సంపత్, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, శ్రీధర్, మల్లరావు, సచిన్, కృష్ణయాదవ్, వెంకటేశ్వర రావు, ఈశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ గుప్తా, పోచా గౌడ్, నాగేష్, జనార్ధన్ రెడ్డి, అప్పారావు, పార్వతీశం, శంకర్, వెంకట్ రావు, అశోక్ సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ప్రయోక్త డి.ఎల్.వి.శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. సభ అనంతరం టీమ్ వందనపురి సభ్యులు ఏర్పాటు చేసిన విందు భోజనంలో ముఖ్య అతిథులు, అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాత్రి 10గంటల వరకు జరిగినప్పటికీ ఓపిగ్గా అంత సమయం వరకు ఉండి సభను విజయవంతం చేసినందుకు టీమ్ వందనపురి సభ్యులు ముఖ్య అతిథులకు, అతిథులకు, మల్లారెడ్డి కాలని, భరత్ నగర్ కాలని, ఎన్.ఆర్.ఐ. కాలని, రాజా హెూమ్స్, తులసివనం, ఎస్.ఎల్.ఎన్.హెూమ్స్, నల్లూరి హైట్స్, మధురా నగర్ తదితర కాలనీల ఆహ్వానితులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభకు వచ్చిన వందనపురి కాలనీ వాసులు చక్కటి అనుభూతిని ఆస్వాదించి, ఈ కార్యక్రమం ఆసాంతం గుర్తుండేలా తమ మనసుల్లో పదిలపర్చుకున్నారు.

## 14న... పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం

### జనసేన నాయకులు గాండ్ల వీరాంజ నేయులు




**బెల్లంకొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** పిఠాపురం చిత్రాడలో మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని మండల జనసేన నాయకులు గాండ్ల వీరాంజనేయులు (అడ్వకేట్) అన్నారు.మండలంలో జనసేన నాయకులు కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నా జనసేన పార్టీ సానుభూతి పరులు ఈ సభకు రికార్డు స్థాయిలో తరలి రానున్నారు.అవినీతి అరాచకం దాష్టికం కులమతాలతో కుసిరిల్లుతున్న రాజకీయ వ్యవస్థలో పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలతో ముందుకు సాగుతూ వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకురావడం మంచి పరిమాణం అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఈనెల 12న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్‌లో అన్నదానం

### ఈ వారం దాత టిడిపి నేత ఆచంట బాబి, డా.శిరీష దంపతులు

**జగ్గంపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం టిడిపి యువనేత ఆచంట బాబి, డాక్టర్ శిరీష దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) దాత ఆచంట రాజు, బాబీ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు.

ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు ఆచంట రాజు, ఆచంట బాబి ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేగల సత్తిబాబు, గోకాడ వెంకటేశ్వరరావు, గోకాడ వెంకటలక్ష్మి,, తుమ్మ గంటి వీరబాబు, చిక్కాల సుగుణ, చిక్కాల శ్రీను, చిక్కాల లక్ష్మణ్, కోడూరి రమేష్, గారపాటి సత్తిబాబు, ఎండి కాజా, పుర్రె వీరబాబు, గుర్రన్న, సాంబారపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

### హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నెక్లెస్ రోడ్‌లో యెల్లో రిబ్బన్ రన్, రెండవఎడిషన్‌ను ప్రారంభించారు. ఎండోమెట్రియోసిస్ పై అవగాహనను పెంపొందించడానికి ఏర్పాటు చేసిన రన్‌లో 1500మందికి పైగా పాల్గొన్నవారిని ఉద్దేశించి ఆమెమాట్లాడుతూ మహిళలు తమను ప్రభావితం చేసే సమస్యలను తెలుసుకొని వాటిపై స్వరం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను, ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీమీ బింద్రాను అభినందించారు. బాలికలకు, మహిళలకు ఎండోమెట్రియోసిస్ పరిజ్ఞానంపై సాధికారత కల్పించే ఆరోగ్యకరమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీత రెడ్డి పేర్కొన్నారు. ఎల్లో రిబ్బన్ 10కె, 5 కె, 3కే పరుగులో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సర్టిఫికెట్లను డాక్టర్ వీమీ బింద్రా ప్రధానం చేశారు.




## ఘనంగా నిర్విఘ్న పుట్టిన రోజు వేడుకలు




**కరీంనగర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం చీకట్ల వాగ్నవి నిర్విఘ్న రెండో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం నిర్విఘ్నకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సోషల్ మీడియా ద్వారా జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ధీర్ఘాయుష్మానుభవ అంటూ దీవించారు.


## చాకలి ఐలమ్మ మనవడి ఆరోగ్యం విషమం

### ఐలమ్మ మనవడి కోడలు శ్వేతకు మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామన్న రేవంత్ మాట నిలుపు కోవాలని కోరిన ఉద్యమకారులు



**వరంగల్, మార్చి 3 (నిఘా న్యూస్):** తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ ముని మనుమడు చిట్యాల సంపత్ కి రెండు నెలలు క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది చిట్యాల రామ్ చందర్ మాజీ సర్పంచ్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించినది చాకలి ఐలమ్మ జయంతి సెప్టెంబర్ 26 సందర్భంగా రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చిట్యాల ఐలమ్మ జయంతి సభలో ఐలమ్మ మనవడి కోడలు చిట్యాల శ్వేతకు రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను వారి కుటుంబాలను పట్టించుకోలేదు గత ప్రభుత్వం చేసిన తప్పే మళ్లీ ఈ ప్రభుత్వం చేయకుండా ఉద్యమ కారులను వారి కుటుంబాలను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రజక రిజర్వేషన్ పోరాట రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్ చేశారు జనగాం జిల్లా పాలకుర్తిలో సోమవారం చిట్యాల సంపత్ స్వగ్రామంలో చాపర్తి కుమార్ గాడ్గే కర్పూరి ఠాగూర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు గొల్లపెల్లి వీరస్వామి పర్యావరణ పరిరక్షులు దేశం కోసం ప్రకాష్ కేయూ స్కాలర్ స్కాలర్ ప్రభాకర్ కొయ్యడ మారగోని వెంకటేష్ చెరుకు సత్యంను పరామర్శించారు.

## ఏసిబికి చిక్కిన సబ్ రిజిస్ట్రార్



**నిజామాబాద్, మార్చి 3 (నిఘా న్యూస్)** ఫిర్యాదుదారుడి పేరు మీద ఒక ఓపెన్ ప్లాట్ ను రిజిస్టర్ చేయడానికి అధికారిక అనుకూలతను చూపేందుకు అతని నుండి రూ.10వేల లంచంను తన కార్యాలయంలోనే స్వీపర్‌గా పనిచేస్తున్న-ఆర్.వెంకట్ రావు ద్వారా తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన నిజామాబాద్ లోని జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్-చెన్నమాధవాణి శ్రీరామ రాజు. ఇద్దరి నిందితులను అరెస్ట్ చెయ్యడం జరిగినది.

# సైనికులకు వైద్యం అందించడం అదృష్టంగా భావించాలి





- మూగ, చెవిటి పిల్లల తల్లిదండ్రుల కష్టం వర్ణనాతీతం
- వైద్య సేవల్లో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదాం
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి


**నంద్యాల, మార్చి 3 (నిఘా న్యూస్):** దేశ రక్షణలో సైనికుల త్యాగం వెలకట్టలేనిదని, వారి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించడం ప్రతి వైద్యుడు అదృష్టంగా భావించాలని, మూగ, చెవిటి పిల్లల తల్లిదండ్రుల కష్టం వర్ణనాతీతమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా నంద్యాల మధు మణి ఆసుపత్రి ఆవరణలో నంద్యాల భారతీయుల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వీర సైనికునికి వందనం పేరుతో ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్ లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు నంద్యాలలోని అన్ని ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఉచిత ఓ పి డి చికిత్సలు, వినికిడి లోపల ఉన్న నిరుపేదలకు ఉచితంగా చెవిటి మిషన్లు ( వినికిడి యంత్రాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ దేశ సేవలో సైనికుల త్యాగం గొప్పదని వారికీ, వారి కుటుంబాలకు ప్రయివేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించడం అభినందనీయం అన్నారు. అలాగే మధు మణి ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదనరావు వేయి రూపాయల విలువైన వినికిడి పరీక్ష పూర్తిగా ఉచితంగా, వినికిడి సమస్యల వారికి ఉచిత పరీక్షలు చేయడం, పుట్టు, మూగ, చెవిటి పిల్లలు శబ్దాలు విన్నా తిరిగి చూడని పిల్లలు, రెండు అక్షరాల పదాలు అత్త, మామ, అమ్మ,అని కూడా పలుకలేక పోయిన నిరుపేదలకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందించడం, 2-3 సంవత్సరాలైనా అందరి పిల్లల మాట్లాడక పోయిన వారి రెండు చెవులకు 13 లక్షల విలువైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని మధుమణి నర్సింగ్ హోమ్ నందు డా. ఎన్. టి. ఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చేయడం అభినందనీయం అన్నారు. భారతదేశంలో నంద్యాల లాంటి చిన్న జిల్లాలలో 150 ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసిన ఏకైక ఆసుపత్రి మధుమణి నర్సింగ్ గర్వాంగా ఉందన్నారు. అందరు డాక్టర్ల సహకారంతో నంద్యాల జిల్లాను వైద్య సేవల్లో మొదటి స్థానం నిలుపుదాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. నంద్యాల వైద్యుల బృందంను త్వరలో ఢిల్లీలోని డిఫెన్స్ మంత్రి వద్దకు తీసుకెళ్లుతానని ఆమె చెప్పారు. రాష్ట్రంలోనే నంద్యాల వైద్యుల ఉచిత సేవలు గొప్పవని చాటుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఎంపీ శబరి గురువు లు డాక్టర్ ఫణిందర్, నంద్యాల ఐ ఎం ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదనరావు, జి.రవికృష్ణ, డాక్టర్లు నాగమణి, మాధవి, మణిదీఫ్, ఎం. వెంకట మస్తానయ్య, రోహిత్, తదితర వైద్యులు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా గాదె విజయం



**శ్రీకాకుళం, మార్చి 3 (నిఘా న్యూస్):** ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులు విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఆయన గెలుపొందారు.

## మే నెలలో సింహాల గణన : ప్రధాని




**న్యూఢిల్లీ, మార్చ్ 3 (నిఘా న్యూస్):** ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు గుజరాత్ లో నిర్వహించిన నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసియాటిక్ సింహాల జనాభా గణన ఈ ఏడాది మేలో నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆసియాటిక్ సింహాలు గుజరాత్లో 53 ఉన్నాయన్నారు. జీవ వైవిద్యాన్ని సంరక్షించేందుకు అందరూ కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.

## వరంగల్లో వరల్డ్ క్లాస్ ఎయిర్ పోర్టు


### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**వరంగల్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** వరంగల్ మామునూరు విమానాశ్రయ నిర్మాణంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు వరంగల్ లో వరల్డ్ క్లాస్ ఎయిర్ పోర్టును నిర్మిస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఏ ఏ ఐ కి ఇస్తే విమానాశ్రయం నిర్మించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు ఏళ్ల నుంచి ఉన్న వరంగల్ ప్రజల కోరిక నెరవేరబోతుందని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మహిళా దినోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానం

### నంద్యాల జిల్లా బధిర మహిళా సంఘం (మూగ, చెవిటి సంఘం) ప్రతినిధులు



**నంద్యాల, మార్చి 3 (నిఘా న్యూస్):** ప్రపంచ మహిళా దినోత్సవంకు హాజరుకావాలని నంద్యాల జిల్లా బధిర మహిళా సంఘం (మూగ చెవిటి సంఘం ) ప్రతినిధులు మూగి. వినీత, పాశం. వెంకట కళ్యాణి, అనూష, దివ్యాంగ సంఘ జిల్లా నాయకులు భార్గవర్ధన్ లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆహ్వానించారు. సోమవారం నంద్యాల పట్టణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బదిర (మూగ చెవిటి) మహిళా సంఘం జిల్లా ప్రతినిధులు ఆహ్వానం అందించి వారు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నంద్యాల సంజీవనగర్ లోని సూరజ్ హెటల్ లో దివ్యాంగ మహిళా సంఘం (బదిర మహిళలు) ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, 13జిల్లాల నుంచి సుమారు 100మంది మూగ, చెవిటి మహిళలు పాల్గొంటున్నారని, దివ్యాంగ మహిళను ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరుకాగలరని, తాము ఆహ్వానించినట్లు వారు తెలిపారు. మా ఆహ్వానం స్వీకరిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పడం సంతోషాన్నిచ్చిందన్నారు.

## రోజు విడిచి రోజు సరఫరాకు చర్యలు తీసుకోండి



**బాలాపూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ లోని పలు డివిజన్లలో నీటి ఎద్దడి ఉందని వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి మేనేజర్ కు సాహెబ్ నగర్ కార్యాలయంలో మీర్పేట్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, పోరెడ్డి పద్మా రెడ్డి లు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లెల్ గూడ పాత గ్రామంలోని వెంకట సాయి ఎన్క్లేవ్, బాలాజీ ఎన్క్లేవ్, కమల నెహ్రూ నగర్, దాసరి నారాయణ నగర్, 43 వ డివిజన్లలో సాయిరాం నగర్, ఓంకార్ నగర్, బళ్ళారి రాఘవ కాలనీ, బీరప్ప గడ్డ, కమల నగర్ లలో ప్రస్తుతం వారానికి రెండు రోజులే వస్తున్నాయని, వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు.

## శ్రీకాళహస్తిలో కనుమరుగైన ప్రచార రథం

### కళ తప్పిన శివరాత్రి ఉత్సవాలు
### పట్టించుకోని ఆలయ అధికారులు

**శ్రీకాళహస్తి, మార్చి 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టణంలో ఏ ఉత్సవం జరిగినా ప్రచార రథం ముందుండేది. స్వామి అమ్మవార్ల మూర్తులు,రాహు కేతువులు,భక్త కన్నప్ప విగ్రహాలతో ఆకర్షణీయంగా ఉండేది. ప్రచార రథం మైకు ద్వారా ప్రజలకు సమాచారం చేరేది.దీనివల్ల ఉత్సవం ఉందని పట్టణ ప్రజలకు తెలిసేది. ముందుగా ప్రచార రథంలోని స్వామి అమ్మవార్లను, రాహు కేతువులను దర్శించుకున్న భక్తులు ఆ తర్వాత ఉత్సవ మూర్తులను దర్శించుకోవడం ఆనవాయితీగా ఉంది.అయితే దేవస్తానం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రచార రథం కనుమరుగైంది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ప్రచార రథం దుమ్ము ధూళితో నిండి సన్నిధి వీధిలోని శివ సదన్ లో సేదతీరుతోంది. రథానికి మరమ్మతులు చేయక పోవడంతో వినియోగించడం లేదు. దీనిపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసే దేవస్థానం అధికారులు వాహనాన్ని మరమ్మతు చేయించక పోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తిలోనే కాకుండా రాష్ట్రంలోని అనే ప్రాంతాలకు వెళ్లి శ్రీకాళహస్తి



దేవస్థానం తరపున ప్రచారం చేసే రథానికి మరమ్మతులు చేయించి తిరిగి ఆలయ ప్రచారానికి వినియోగించాలని భక్తులు కోరారు.

## మేడ్చల్ జిల్లా ప్రదర్శనకు మాదిగల దండు కదలాలి



కీసర, మార్చి 3 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా కమిటీ పక్షాన జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల పత్రిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో 10వ తారీఖున జరగబోయే జిల్లా ప్రదర్శన కి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలు పెద్దెత్తున మాదిగలు డప్పులతో తరలిరావాలని అన్నారు. జిల్లాకు రాబోయే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చెప్పేటటువంటి దిశా నిర్దేశం మాటలను వినాలంటే మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకట నరేష్ మాదిగ, కీసర మండల ఇంచార్జి జగన్ మాదిగ, జిల్లా కార్యదర్శి బత్తిని శివ మాదిగ మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ, కొంపల్లి విజయ్ మాదిగ, ఏర్పుల నాగరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**ఘట్కేసర్, మార్చి 3 (నిఘా న్యూస్):** అనుమానాస్పద స్థితిలో మహిళమృతి చెందిన సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులకు ప్రకారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదులాబాద్ గ్రామానికి చెందిన ఎదుగాని శ్రీనివాస్ (55) భార్య ఎదుగాని అనురాధ (52) అనే మహిళ ఆదివారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలలోకి వెళ్తే శ్రీనివాస్, అనురాధ మధ్య తరచూ గొడవ అయ్యేదని, అదేవిధంగా ఈనెల 26వ తేదీ శివరాత్రి పండుగ రోజు ఇంట్లో గొడవ జరిగినట్లు స్థానికులు తెలిపారు. అదే రోజు అనురాధ అస్వస్థతకు గురి కావడంతో చికిత్స నిమిత్తం ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమెకు బీపీ షుగర్ కంట్రోల్లో లేవని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది అని డాక్టర్లు చెప్పడంతో గాంధీ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారని వివరించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయినట్లు ఫిర్యాదు దారుడు అనురాధ, అన్న కాలేరు నర్సింగరావు తెలిపినట్లు పోలీసులు వివరించారు. మృతదేహాన్ని ఎదులబాద్ గ్రామానికి తీసుకో వచ్చిన సమయంలో ఇంట్లో సామాన్లన్నీ కిందపడి చెల్లాచెదురుగా ఉండడంతో అనుమానం వచ్చిన నర్సింగరావు ఘట్కేసర్ పోలీసులకు నా చెల్లెలు అనుమానాస్పద స్థితిలోమృతి చెందిందని, మా చెల్లెను ఆమె భర్త కొట్టి చంపినట్లు ఫిర్యాదు చేశాడని దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### ట్రాంప్ ప్రకటనతో...

## క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు

**వాషింగ్టన్, మార్చి 3(నిఘా న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లును చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలను కొంటున్నట్లు సోషల్ విరీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటు చేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్ఆర్పీ, ఎస్వోఎల్(సోలాన) ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్కాయిన్, ఎథర్ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిఎ÷%-%టోలపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు.



తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సిఉంది. ఎక్స్ఆర్పీ, ఎస్వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా బిట్కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిప్టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బ్కెడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే క్రిప్టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక గతంలో క్రిప్టో కంపెనీలపై జరుగుతున్న చాలావరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.



పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న కిష్టారెడ్డిపేట్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో నూతన విగ్రహప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప.
- అమీన్పూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):

## అడవులను సంరక్షించుకోవాలి... ఆవులను రక్షించుకోవాలి

### రేంజర్ అబ్దుల్ రహమాన్




**ఏటూరునాగారం, మార్చి 3 ( నిఘా న్యూస్):** అడవుల పరిరక్షణ, ఆవుల (గోవుల) రక్షణ అందరి బాధ్యత అని ఏటూరు నాగారం అటవీ శాఖ రేంజర్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా స్థానిక కేజీబీవీ, జెడ్ పి ఎస్ హెచ్.విద్యార్థిని విద్యార్థులకు అడవి, వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన కల్పించారు. అంతేకాకుండా రేంజర్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ అటవీ జంతువుల కోసం అడవుల్లో నీటి సదుపాయాలు ఏర్పాటు చేశామని దీనితోపాటు చెట్లను కాపాడుకుంటే పర్యావరణతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో డిఆర్ఓ. నరేందర్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ రథయాత్రను విజయవంతం చేద్దాం

### ఆర్ హెచ్ వి ఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులకు పుస్తక వితరణ




**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** త్వరలో తిరుపతి నుంచి అయోధ్య వరకు కొనసాగే శ్రీరామ రథయాత్రకు హిందూ బంధువులు సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ( ఆర్ హెచ్ వి ఎస్) సత్యసాయి జిల్లా అధ్యక్షులు జింక ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన తిరుపతిలోని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన కార్యాలయం సందర్శించి స్థానిక రాష్ట్ర అధికార ప్రతినిధి సుకుమార్ రాజుతో చర్చించారు. త్వరలో ప్రతిష్టాత్మకంగా చేపట్టే శ్రీరామ రథయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లుండు మధ్యప్రదేశ్ దాటియాలో జరిగే జాతీయస్థాయి మూడవ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి అధిక సంఖ్యలో ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తిరుపతి నుంచి వెళ్లే రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్యామల, సుకుమార్ రాజు లకు ఆయన అభినందనలు తెలిపారు. హిందూ సనాతన ధర్మం, ఆధ్యాత్మిక వ్యాప్తికి భారతీయులు కంకణ బద్ధులై శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. తొలిసారిగా భారత దేశంలో తిరుపతి నుంచి అయోధ్య వరకు కొనసాగే శ్రీ రామ రథయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. భారతదేశంలో హిందూ భావజాలాలపై విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

- మిర్చీని ఆహార పంటగా గుర్తించాలి
- అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన

**ఖమ్మం, మార్చి 3(నిఘా న్యూస్):** ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేసి క్వింటా ఒక్కింటికి రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో రాను రాను ధరను తగ్గిస్తున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం సిపిఐ, సిపిఎం,బిఆర్ఎస్, మాస్ లైన్ పార్టీలు అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నేతలు మాట్లాడుతూ ఖమ్మంలో ప్రధాన పంటల్లో మిర్చి కూడా ఒకటని ఈ ఏడాది అనుకూల వాతావరణ పరిస్థితులు ఇతరత్రా కారణాలతో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటా రూ. 20వేలకు విక్రయించిన మిర్చి ఇప్పుడు కేవలం రూ.12 వేల నుంచి రూ.13వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఖమ్మంలో మిర్చి సాగుకు అనుకూలంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా రూ.25వేల చొప్పున కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ, మిర్చి పంటను ఆహార పంటల జాబితాలో చేర్చి మద్దతు ధరల నిర్ణయాక కమిటీ ద్వారా ప్రతి ఏడాది మిర్చి పంటకు గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రైతాంగం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు లేదన్న



వాస్తవాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పక్షాల నేతలు తాతా మధు,సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, పోతినేని సుదర్శన్రావు, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు,అడపా రామ కోటయ్య, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, బాగం ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ షూటింగ్ బాల్ విజేతలుగా ఏపీ జట్లు

**కర్నూల్, మార్చి 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలో మార్చి ఒకటవ తేదీ నుంచి మూడవ తేదీ వరకు నిర్వహించిన సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్లు విజేతగా నిలిచాయి. సీనియర్ పురుషుల విభాగంలో విజేతలుగా, జూనియర్ బాలుర విభాగంలో బాలుర జట్టు విజేతలుగా నిలిచాయి. సబ్ జూనియర్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచాయి. జూనియర్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలువగా సబ్ జూనియర్ బాలికల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాయి. అన్ని కేటగిరీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ జట్లు గత నాలుగు సంవత్సరాలుగా విజేతలుగా రాణిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. జట్టు విజయానికి కృషి చేసిన శిక్షకులు కిరణ్ కుమార్, మురళి, మహమ్మద్ యూసఫ్ భాష, మల్లికార్జున, హర్షవర్ధన్, సుజాత, సత్య, రేణుక లను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలుగా నిలిచిన జట్లు ఆగస్టు నెలలో బీహార్ రాష్ట్రంలో నిర్వహించబోయే ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ షూటింగ్ బాల్ పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

## కురుమ సంఘం మహిళా సభ్యుల తీర్థయాత్ర






**మలక్‌పేట, మార్చి 3 (నిఘా న్యూస్):** వృద్ధాప్యంలో తీర్థయాత్రలు మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యకరమైన జీవన విధానానికి మార్గదర్శనంగా నిలుస్తాయని నగర కురుమ సంఘం మహిళలు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 30మంది మహిళలు అరుణాచలం, శ్రీరంగపట్నం కంచి కామాక్షి తదితర ప్రాంతాలలోని దేవాలయాల సందర్శనకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం సహకరించినంత కాలం తాము తీర్థయాత్రలు చేసి ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నగర సభ్యులు గణేష్ సుదర్శన్, సత్యనారాయణ, రేణుక జయమ్మ, రేఖ, మీనా, కళావతి, రజని సరిత, నవిత, అనిత, లీల పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేయాలని రైతుల రాస్తారోకో



**సిద్దిపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** అంకం పేట, సీతారాం పల్లి చెరువుల్లోకి రంగనాయక సాగర్ కుడి కాలువ నుండి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల రాస్తారోకో నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని రైతుల నిరసన వ్యక్తపరిచారు.

# స్మశానంలోని సమాధులపైనే ఇండ్ల నిర్మాణం

- కబ్జాకు గురవుతున్న పాముల బస్తీ హిందూ స్మశాన వాటిక
- డంపింగ్ యార్డ్ గా మారిన స్మశానం
- పట్టించుకోని రెవెన్యూ, జిహెచ్ఎంసి యంత్రాంగం



**అంబర్‌పేట, మార్చ్ 3 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్‌లోని పాముల బస్తీ (శ్రీనివాస్ నగర్) హిందూ స్మశాన వాటికకు రక్షణ గోడను ఏర్పాటు చేయక పోవడంతో, ఈ స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి స్మశాన వాటికలో అంబర్ పేట గ్రామానికి చెందిన గౌడ, కుమ్మరి, కురుమ, ముదిరాజ్, గంగపుత్ర కులస్తులకు చెందిన సమాధులు ఉన్నాయి. కాలక్రమమైన ఈ స్మశాన వాటికను ఆనుకుని చుట్టుపక్కల బస్తీలు వెలిశాయి. అయితే ఈ స్మశాన వాటిక స్థలాన్ని రక్షించేందుకు అధికారులు ఇంతవరకు ప్రహరీ గోడను నిర్మించలేదు. దీనిని ఆసరాగా చేసుకుని స్మశాన వాటికను ఆనుకుని ఉన్న కొంతమంది భవన యజమానులు స్మశాన వాటిక స్థలములోకి జరిగి భవనాలను నిర్మించుకున్నారని, ఒకరిద్దరు సమాధులపైనే భవనాలు నిర్మించారని పలువురు ఆరోపించారు.

ప్రస్తుతం కొందరు స్మశానవాటికలోకి జరిగి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. భవన యజమానులు నిబంధనలకు విరుద్ధంగా స్మశాన వాటిక వైపు తలుపులను, కిటికీలను ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఈ స్మశాన వాటిక స్థలం కబ్జాపై గతంలో పలుమార్లు రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా చుట్టు పక్కల ఉన్నవారు ఈ స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా మార్చి వేశారని వారు ఆరోపించారు.

తమ ఇండ్లలో పోగైన చెత్తా చెదారాన్ని స్మశానంలో డంప్ చేస్తుండడంతో ప్రస్తుతం స్మశానం కాస్తా చెత్తమయంగా మారిపోయిందని, చెట్లతో నిండి పోయిందని వారు తెలిపారు. ఈ చెత్త కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని వారంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి హిందూ స్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని, స్మశానంలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తరలించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్ ను మట్టి కరిపిస్తాం

- మహిళలకు ఇచ్చిన హామీలపై ఈనెల 8 లోపు కార్యాచరణ ప్రకటించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు పంపించిన జాగృతి సంస్థ



**హైదరాబాద్, మార్చి 3(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా లోకాన్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2,500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేశారు. వరంగల్ లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సోమవారం ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ హామీల అమలుపై మార్చి 8 లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామని, అన్ని గ్రామాల్లో మహిళలకు కూడగట్టి లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని తేల్చిచెప్పారు. ఏ సోనియా గాంధీ పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ మహిళల ఓట్లు వేయించుకుందో అదే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులను పంపిస్తాం అని స్పష్టం చేశారు. మహిళలకు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాబట్టి మహిళలకు నెలకు రూ 2,500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. ఈ పథకాలన్నింటినీ మార్చి 8న ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు 515. 95 కోట్ల నిధులు

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



**జగ్గంపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** ఇటీవలే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.515.95 కోట్లు నిధులు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు. జగ్గంపేటలో ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఇందులో భాగంగానే వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహర్పణ దినోత్సవం అధికారకంగా నిర్వహించారని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి 515.95 కోట్లు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రుణపడి ఉంటామని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంతోనే అన్ని సామాజిక కులాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఆర్యవైశ్యులకు నిధులు కేటాయించడం ద్వారా మరోసారి రుజువైందని అన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్యవైశ్య యువతకు విద్య, ఉపాధికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఇందుకు ఆర్యవైశ్యులందరూ రుణపడి ఉంటామని రాబోయే రోజుల్లో మరిన్ని రుణాలు వచ్చే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కొండబాబు అన్నారు.

## అప్పుల భారం, కుదిరిన సంబంధం... ఉరేసుకున్న తండ్రి మృతి



**మనోహరాబాద్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** లింగారెడ్డి పేటలో ఉరివేసుకొని మృతి చెందిన పిట్ల రాజు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని లింగా రెడ్డిపేటలో తీర్చలేని అప్పుల బాధతో పిట్ల రాజు (40) ఉరివేసుకొని మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం తన పెద్ద కుమార్తెకు వివాహ సంబంధం కుదరడంతో సంతోషించాలో అప్పులు ఉండి బాధపడాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన మనోహరాబాద్ పోలీసులు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి



### ఉపాధి హామీ పథకానికి నిధులు పెంపుదల చేయాలి
### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం, మార్చి3 (నిఘా న్యూస్):** వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వ్యవసాయ కార్మికులకు సమగ్ర రక్షణ చట్టాన్ని తేవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇదిరమ్మ ఆత్మీయ భరోసాలో ఉపాధి హామీ పని రోజులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఆత్మీయ భరోసాను అందించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం సోమవారం పగిడిపల్లి ఏసు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టం కోసం బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల, వ్యవసాయ కార్మికుల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తుందని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి క్రమేపి నిధులు తగ్గిస్తుందని ఆయన తెలిపారు. కోట్లాది మంది కూలీలకు బకాయిలను చెల్లించని మోడీ తక్షణం బకాయిలను విడుదల చేయడంతో పాటు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలన్నారు. భూమి లేని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే సదస్సును జయప్రదం చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దండు ఆదినారాయణ, పగిళ్ల వీరభద్రం, కాసిబోయిన అయోధ్య, కంపసాటి వెంకన్న, తలారి రమేష్,పి.రాంబాబు, బానోత్ రామ్మూర్తి, వేముల జానకి రామయ్య, ఎం.వీరబాబు, శ్రీదేవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com